# * పాఠ్య ప్రణాళిక - 7 *

I. పాఠం పేరు : మా ప్రయత్నం

II. పాఠానికి అవసరమైన పీరియడ్ల సంఖ్య : 12

III. పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు :

## అ) అవగాహన - ప్రతిస్పందన:

1. వినడం - ఆలోచించి మాట్లాడడం:

• స్త్రీ మూర్తుల ఆలోచనలు, ఆవేదనలు, ఆశయాలను గురించి అభిప్రాయాలు చెప్పగలరు. మహిళల

• వివిధ రంగాలలో అభ్యున్నతి సాధించిన మహాభావాన్ని సమర్థిస్తూ లేదా వ్యతిరేకిస్తూ మాట్లాడగలగడం.

2. చదవడం - అవగాహన చేసుకోవడం: తయారీ

• పాఠం చదివి "మహిళావరణం" పుస్తక రాయగలను.
విధానములోని స్త్రీల విద్యార్థులు

• 'ముఖాముఖి' (ఇంటర్వ్యూ) విధానాన్ని గురించి మాట్లాడ-గలరు.

• అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయగలరు.

## ఆ) వ్యక్తీకరణ - సృజనాత్మకత:

1. స్వీయ రచన:

• పాఠంలో ఇచ్చిన అంశాలపై సొంతమాటల్లో వివరించి రాయగలరు.

• స్త్రీల ఉద్యమాల ఆవశ్యకతను రాయగలరు.

2. సృజనాత్మక వ్యక్తీకరణ: 'మా ప్రయ-
మహిళావరణానికి ముందుమాటైన
-త్నం" లాంటివి, మరొక పుస్తకానికి విద్యార్థులు ముందుమాట రాయగలరు.

3. ప్రశంస: రచయిత్రుల గొప్పతనాన్ని ప్రశంసించగలుగుతారు.

2) భాషాంశాలు:

అ) పదజాలం: అర్థాలు, పర్యాయపదాలు, అంత్యానుప్రాసలు, జాతీయాలను సందర్భానుసారంగా వినియోగిస్తారు. ఇచ్చిన పదాలకు వివరణతో పాటు సొంతవాక్య ప్రయోగాలు చేస్తారు.

ఆ) వ్యాకరణాంశాలు:

- వాక్యాలలో రకాలు తెలుసుకొని, అవి ఏ రకమైన వాక్యాలో రాయగలరు.
- పాఠంలోని సవర్ణదీర్ఘ సంధి, గుణసంధి, ఉత్వసంధి, ఇత్వసంధి, విసర్గ సంధి పదాలను గుర్తిస్తారు.
- పదాలకు విగ్రహవాక్యాలు రాసి, సమాసాలు తెల్పుతారు.
- 'అవ్యయీభావ' సమాసం గురించి అవగాహన చేసుకొని ఉదాహరణలు ఇస్తారు.
- ముక్తపదగ్రస్త అలంకారాన్ని సమన్వయం చేసి రాయగలరు.

IV. పీరియడ్ వారీగా విభజన ప్రణాళిక:



| పీరియడ్ సంఖ్య | బోధనాంశము | బోధనా వ్యూహాలు / అభ్యసన అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1వ పీరియడ్ | 68, 69 పేజీలలోని<br>. చదవండి - ఆలోచించి చెప్పండి.<br>. ఉద్దేశం / నేపథ్యం<br>. పాఠ్యభాగ వివరాలు | I. ఉపోద్ఘాతం:<br>. పలకరింపు<br>. 68వ పేజీలోని చదవండి - ఆలోచించి చెప్పండిలోని వచనం చదవడం, ప్రశ్నల ఆధారంగా చర్చ నిర్వహించడం.<br>. శీర్షిక ప్రకటన. (నల్లబల్లపై రాయాలి)<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ. అవగాహన<br>. ఉద్దేశం / నేపథ్యం పిల్లలచే చదివించడం, చర్చ.<br>. పాఠ్యభాగ వివరాలు పిల్లలచే చదివించడం, చర్చ. | | స్వీయ రచన<br>. "మా ప్రయత్నం" పాఠాన్ని ఎందుకు చదవాలి?<br>. ఈ పాఠ్యభాగ వివరాలు రాయండి |
| 2వ పీరియడ్ | . కవి పరిచయం<br>. విద్యార్థులకు సూచనలు<br>. ప్రవేశిక | I. ఉపోద్ఘాతం<br>. పలకరింపు, పునస్మరణ<br>(చిత్రం ఆధారంగా రాసిన పదాల పేరా గురించి పునస్మరణ చేయడం) | ఫ్లాష్, వసంత కస్తూరిబా రాస్, కల్పన కస్తూరిబా చిత్రపటం. | చదవడం అవగాహన చేసుకోవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన:<br>• కవి పరిచయం:<br>69వ పేజీలోని కవి పరిచయం పిల్లలు చదవడం.<br>• (ప్ర) శీర్షిక చదవండి. పాఠంలోని విషయం గురించి ఊహించి చెప్పండి.<br>• 69వ పేజీలో ఉన్న విద్యార్థులకు సూచనలు పిల్లలచే చదివించడం.<br>• అర్థ సంగ్రహణం, పిల్లల బాహ్య పఠనం, ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం, పిల్లల మౌన పఠనం. | నిఘంటువు. | • "మా ప్రయత్నం" పాఠ్య రచయిత గురించి సొంతమాటల్లో రాయండి.<br>పదజాలం:<br>కింది పదాలకు అర్థాలు రాసి సొంత వాక్యాలలో రాయండి.<br>• తూచి రాళ్ళు<br>• దీప స్తంభం |
| 3వ పీరియడ్ | స్త్రీల శతాబ్ధం గురించి<br>1వ భాగం | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, పునస్మరణ<br>(కవి యొక్క వివరాల గురించి పునస్మరణ చేయడం)<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన:<br>• పిల్లల బాహ్య పఠనం<br>(70, 71, 72 పేజీలలోని పాఠ్యాంశం.<br>- కొన్ని గద్యాన్ని పిల్లలచే చదివించుట)<br>• ఉపాధ్యాయుని బాహ్య పఠనం. | | పదజాలం:<br>పాఠం ద్వారా మీరు తెలుసుకున్న నూతన పదాలతో సొంత వాక్యాలు రాయండి.<br>ఉదా:-<br>1. స్త్రీ<br>2. పద్ధతి<br>3. స్మరణ |

(పిల్లలు చదివిన పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు స్పష్టోచ్చారణతో భావస్ఫోరకంగా చదవడం)

- పిల్లలచే మౌనపఠనం చేయించడం.
- అర్థసంగ్రహణం (కీలక పదాలు అడగటం, వాక్య ప్రయోగం ద్వారా పాఠాన్ని వివరించడం)

ఉదా:

బాలికా విద్య - ఆవశ్యకత,

నేడు నచ్చిన మహిళ - గుణగణాలు.

- ఆలోచింపజేసే ప్రశ్నల ద్వారా చర్చ. పూర్తి తరగతి కృత్యం

ప్రశ్నలు:

1. కాలాన్ని పరామర్శించడం అంటే ఏమిటి?
2. గడిచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా ఎలా చెప్పుకోవచ్చు?
3. చరిత్ర ఎలా రూపుదిద్దుకుంటుంది?
4. మూల్యం చెల్లించడమంటే అర్థం ఏమిటి?

స్వీయ రచన:

- ఇరవై శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా సత్రించవచ్చా? చర్చించుము?
- మహిళల సాధికారత - స్వావలంబన్న పురుషులతో దీటుగా మహిళల ప్రగతి నిజమేనా అంశాలపై సొంతమాటల్లో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| 4వ పీరియడ్ | పాఠంలోని II వ భాగం పేజీ 72, 73, 74 లలోని విషయం. | I. ఉపోద్ఘాతము :<br>• పలకరింపు, పునశ్చరణ (పద జాలంపై పునశ్చరణ)<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన<br>• పిల్లల బాహ్య పఠనం (72, 73, 74 పేజీలలోని పాఠాన్ని పిల్లలచే చదివించడం)<br>• ఉపాధ్యాయుని ఆదర్శ పఠనం. (పిల్లలు చదివిన పాఠాన్ని ఉపాధ్యాయుడు చదవడం)<br>• పిల్లల మౌన పఠనం<br>• పాఠ్యాంశంపై చర్చ (ఆలోచింపజేసే ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యం)<br>ప్రశ్నలు :<br>1. ముద్రవేయడం అంటే ఏమిటి?<br>2. సంస్కరణోద్యమ రథచక్రాల క్రింద నలగడమంటే ఏమిటి? | వివిధ రంగాలలో ఉన్నతి సాధించిన స్త్రీ మూర్తుల చిత్ర పటం. | స్వీయ రచన<br>ప్రాజెక్టు పని :<br>• వివిధ రంగాలలో ప్రసిద్ధులైన మహి-ళల ఫోటోలను, జీవిత విశేషాలను సేకరించి ఒక మోడల్ మహిళా... -ణం పుస్తకాన్ని తయారు చేయండి ప్రదర్శించండి. |

| | | | | |
|---|---|---|---|---|
| | | 3. ప్రతాపరుద్ర ప్రశంసించారు చెం. -త్రిను మార్గదర్శిక" అని స్త్రీల సంబంధి రచయిత్రులు ఎందుకన్నారు?<br>4. క్షాత్ర ధర్మము, వెలుగుల స్పష్టి ఎలా సాధ్యమవుతుంది?<br>• ప్రాజెక్టు పని సంబంధి సూచనలు ఇవ్వడం. | | |
| 5వ పీరియడ్ | వినడం, మాట్లాడడం సామర్థ్యాలపై అభ్యాసనం<br>• ఇం-చేయండి లోని అవగాహన - ప్రతిస్పందనలోని 1, 2, 3 ప్రశ్నలు. | I. ఉపోద్ఘాతం:<br>. పలకరింపు, పునశ్చరణ (నిన్నటి ప్రశ్నలకు పునశ్చరణ)<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>. 1, 2, 3 ప్రశ్నలను నల్లబల్లపై రాయడం. (74, 75 పుటలలోని)<br>• పూర్తి తరగతిలో ఒక్కొక్కరితో మాట్లాడించడం, చర్చించడం.<br>• క్రోడీకరించడం.<br>• ప్రశంస - అభ్యాసం సంబంధి సూచనలు ఇవ్వడం. | | ప్రశంస:<br>మహాభాగ్యాన్ని సాధించిన ఒక స్త్రీ మూర్తి సంబంధి ప్రశంసిస్తూ రాయండి. |

| | | | | |
|---|---|---|---|---|
| 6వ పీరి-యడ్ | చదవడం, అవగాహన చేసు-కోవడం, సామర్థ్యం సంబంధి అభ్యాసం అవగాహన-ప్రతిస్పందన 4 లోని 4 ప్రశ్నలు. | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, ప్రశ్నలు<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>• అపరిచిత గద్యం<br>• నల్లబల్లపై రాయాలి.<br>• చదివించాలి, చెప్పించాలి.<br>• వ్యక్తిగతంగా నోటుబుక్కులో భావాన్ని పూరించి రాయమనాలి. చెప్పించాలి.<br>• సరిదిద్దాలి.<br>• గద్యాన్ని చదివి ప్రశ్నలకు సరైన జవాబులు రాయాలి.<br>• 4వ భాగంలోని ప్రశ్న ఒకటి బోర్డు మీద రాసి చర్చ. | మహోన్నత మహిళల సంబంధి రాసిన చార్టు. | అవగాహన - ప్రతిస్పందన<br>• సంపాదకులు మహిళావరణం ఎందుకు పుస్తకాన్ని తీసుకురావాలను-కున్నారు?<br>• మహిళావరణం పుస్తక ప్రచురణ కారకులు, సంపాదకు-లకు సహాయపడి-న వారెవరు? |
| 7వ పీరియడ్ | వ్యక్తీకరణ సృజనాత్మకత స్వీయ రచన సామర్థ్యం సంబంధి అభ్యాసం | I. ఉపోద్ఘాతం.<br>• పలకరింపు, ప్రశ్నలు<br>(సాహసంగా చరిత్ర విద్యాలయంలో స్త్రీలకు ప్రవేశం దొరకడం. దీనిపై చర్చ. | | |

| | | | | |
|---|---|---|---|---|
| | | II. సామర్థ్యాల సాధన - అభ్యాసాలు<br>• వ్యక్తీకరణ - సృజనాత్మకత అభ్యాసంలోని ఇవి ప్రశ్నను నల్లబల్లపై రాయడం.<br>• పూర్తి తరగతిలో చర్చకు ప్రశ్నపై చర్చింప జేయడం. (చర్చకు చర్చకు వాక్యం)<br>• పిల్లలు చెప్పిన మాటని క్రోడీకరణ చేయడం.<br>• వ్యక్తిగతంగా జవాబులు రాయిం-చడం లేదా జట్లలో జవాబులు రాయించడం, రాసినది చదివిం-చడం.<br>• అక్షర దోషాలు, పదాలు, వాక్యాలు భావం సరిదిద్దడం. | | |
| 8వ<br>...రియడ్ | వ్యక్తీకరణ<br>సృజనాత్మకత<br>ప్రాజెక్టు పని<br>ప్రశంస పదాలు<br>ప్రదర్శన | I. ఉపోద్ఘాతం.<br>• పలకరింపు, పునస్మరణ (ముందు రోజు మూల్యాంకనంగా ఇచ్చిన ప్రశ్న ద్వారా పునస్మరణ). | ప్రముఖ పుస్తకాల ముందు మాటలు. | సృజనాత్మకత:<br>స్త్రీ వాద రచయి-త్రులతో ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళి తయారీ. |

| | | | | |
|---|---|---|---|---|
| | | II. సామర్థ్యాల సాధన - అభ్యాసం.<br>• 2, 3 "వ్యక్తీకరణ - సృజనాత్మకత" అభ్యాసంలోని ప్రశ్నలు నల్లబల్లపై రాయండి.<br>• సూచనలు ఇవ్వడం.<br>• జట్లలో రాయించడం.<br>• ప్రదర్శన - చర్చ.<br>• సరిదిద్దడం. | | |
| 9వ పీరియడ్ | ప్రాజెక్టు పనులు ప్రదర్శన. | I. ఉపోద్ఘాతం.<br>• పలకరింపు, పునశ్చరణ<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం<br>• ప్రాజెక్టు పని నివేదికను చదివించాలి - చర్చ - సరిదిద్దడం. క్రోడీకరణ<br>• ప్రశంస బహుమతి ప్రదర్శించడం. చర్చ - అవగాహన. | నిఘంటువు<br>• | పదజాలం:<br>• ప్రాజెక్టు పని నివేదిక రాయండి.<br>• రచయితలను ప్రశంసిస్తూ రాయండి. |
| 10వ పీరియడ్ | భాషాంశాలు.<br>పదజాలం. | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, పునశ్చరణ | నిఘంటువు | పదజాలం:<br>1. ... |

| | | | | |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | భాషాంశాలు, పదజాలం. | I. ఉపోద్ఘాతం:<br>· పలకరింపు, పునస్మరణ (విన్నూత (ప్రశ్నలు))<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం.<br>· పదజాల కృత్యాలను చదివించడం, అర్థం చేయించడం.<br>· వాక్యాలను, వ్యుత్పత్త్యర్థాలను, ప్రకృతి - వికృతులను అర్థాలను వ్యక్తిగతంగా రాయించడం.<br>· సరిదిద్దడం. | నిఘంటువు | పదజాలం:<br>1. గుండెలు బరువెక్కడం, నీరు కారిపోవడం, కనువిప్పు వంటి జాతీయాలు ఏ సందర్భాలలో వాడుతారో వివరించండి.<br>2. సామాజిక మార్పు, విజయోత్సవం పదాలను వివరించండి.<br>అగ్రతాంబూలం. |
| 11వ పీరియడ్ | భాషాంశాలు వ్యాకరణాంశాలు | I. ఉపోద్ఘాతం:<br>· పలకరింపు, పునస్మరణ.<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>· సంధి పదాలను గుర్తింపజేయుట.<br>· ఉదాహరణల ద్వారా వివరించుట.<br>· చర్చ - అవగాహన - సూత్రీకరణ. | నిఘంటువు | వ్యాకరణము:<br>కింది పదాలను విడదీసి సూత్రాన్ని సరిచూడండి.<br>· నిరాశ<br>· జీవనోపాధి<br>· సహస్రాబ్ది<br>పాఠంలో సంధి పదాలు గుర్తించండి, వాటి విగ్రహవాక్యాలు |

| | | | | |
|---|---|---|---|---|
| 12వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | . సంధి సూత్రాన్ని వివరించుట.<br>. అభ్యాసం వ్యక్తిగతంగా రాయించడం.<br><br>I. ఉపోద్ఘాతం.<br>. పలకరింపు, పునస్మరణ.<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>. పాఠంలోని ఒక పేరా రాయించి చదవాలి.<br>. పూర్తి తరగతి కృత్యం<br>. చర్చ - అవగాహన - సరిదిద్దడం<br>. 77వ, 78వ పేజీలలోని 4, 5, 6 అంశాలను నల్లబల్లపై రాయుట.<br>. ఉదాహరణల ద్వారా, చర్చ ద్వారా వాక్యాలను సృష్టింప చేయుట.<br>. అభ్యాసం వ్యక్తిగతంగా రాయించడం. | | రాసి సమాసం పేరు రాయండి.<br><br>వ్యాకరణాంశాలు:<br>'అన్యాయం' భావ సమాసమునకు ఉదాహరణలు రాయండి.<br><br>Seen<br>23/8/19 |

V. ఉపాధ్యాయుల తయారీ, అదనపు సమాచార సేకరణ:

ప్రముఖ పుస్తకాలకు సంబంధించిన ముందుమాటల సేకరణ.
విలువ బట్టి ప్రముఖ వ్యక్తుల ఇంటర్వ్యూ రికార్డులు.

VI. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:

"మా ప్రయత్నం" పాఠం ద్వారా "మహిళావరణం" గ్రంథం యొక్క ప్రాముఖ్యతతో పాటు, "ముందుమాట" ల ప్రాశస్త్యం విద్యార్థులకు తెలపడం వలన భవిష్యత్తులో విద్యార్థులు తమకు కావలసిన పుస్తకాల ఎంపికను సులభ-తరం చేయవచ్చు.

07/9/2016

2017 - 18:

"మా ప్రయత్నం" పాఠం ద్వారా మహిళలు తమ జీవితంలోని కష్టాలను, అణచివేతను ఎదుర్కొని ఉన్నతిని సాధించిన దాని గురించి తెలుసుకొనే ప్రయత్నం చేస్తారు. పీఠిక ప్రక్రియను తెలుసుకుంటారు.

వి. జానకి

2018 - 19 :

ఒక గ్రంథం గాని, పుస్తకం ప్రాధాన్యత తెలుసుకోవాలంటే "పీఠిక" ప్రాశస్త్యము, "మహాభారతం" గ్రంథ యొక్క ముందు మాట "మా ప్రయత్నం" ద్వారా తెలుసుకోవచ్చు. "మా ప్రయత్నం" పీఠిక ద్వారా వివిధ రంగాలలోని గొప్ప మహా మూర్తుల వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు పరిచయం చేయవచ్చు.

Seen
RR
11/9/18

2019 - 20 :

ప్రతి పుస్తకమునకు "ముందుమాట" ఎందుకు రాస్తారో విద్యార్థులు వివరంగా తెలుసుకుంటారు. "మా ప్రయత్నం" పాఠం కూడా మహాభారతం అనే గ్రంథానికి "పీఠిక" కావడం వలన పీఠిక ప్రక్రియను గురించి తెలుసుకోవడమే కాకుండా, మహాభారతం గ్రంథ విశిష్టతను తెలుసుకుంటారు విద్యార్థులు. గ్రంథాలయములో తమకు కావలసిన పుస్తకాలను ఎలా ఎంపిక చేసుకోవాలో కూడా విద్యార్థులు తెలుసుకొనే విజ్ఞత ఈ పాఠం ప్రసాదిస్తుంది.

Ji
14/10/2019.

Seen
16/10

౨౦౨౦ - ౨౧ :

COVID - 19 కారణంగా ౨౦ - ౨౧ విద్యాసంవత్సరంలో కొన్ని పాఠ్యాంశాలను సిలబస్ నుండి తొలగించడం జరిగింది. అందులో భాగంగా ఈ పాఠ్యాంశం కూడా ఉండటం జరిగింది.

వి. జానకి
16|౨|౨౦౨౧

# * పాఠ్య ప్రణాళిక - 8 *

I. పాఠం పేరు : "సముద్ర లంఘనం"

II. పాఠానికి అవసరమైన పీరియడ్ల సంఖ్య : 12

III. పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు :

## అ) అవగాహన - ప్రతిస్పందన:

1. వినడం - ఆలోచించి మాట్లాడడం:
   - రామాయణము ప్రధాన ఘట్టాలలో హనుమంతుని సంకల్పబలం విశిష్టమైంది. దీనిలో భాగంగా సీతాన్వేషణలో హనుమంతుని పాత్రను గురించి విని -రించి చెప్పగలుగుతారు.

2. చదవడం - అవగాహన చేసుకోవడం:
   - అయ్యలరాజు రామభద్రుడి ప్రబంధ పద్యాలను అవగాహన చేసుకోవడంతో పాటు ఇతర ప్రబంధ పద్యాలలో పోల్చగలుగుతారు.
   - చుక్క గుర్తున్న పద్యాలను ధారాళంగా చదివి ప్రతిపదార్థం రాయగలుగుతారు.

## ఆ) వ్యక్తీకరణ - సృజనాత్మకత:

అ) స్వీయ రచన:
- ఇచ్చిన వాక్యాలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నారో వివరించగలుగుతారు.
- పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలుగుతారు.

ఆ) సృజనాత్మక వ్యక్తీకరణ: ప్రకృతి దృశ్యాన్ని గాని
- ఒక సన్నివేశాన్ని గాని, కవిత్వం రాయగలుగుతారు.

ఇ) ప్రశంస: అయ్యలరాజు రామభద్రుని రచనా నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ రాయగలుగుతారు.

# * పాఠ్య ప్రణాళిక - 8 *

I. పాఠం పేరు : "సముద్ర లంఘనం"

II. పాఠానికి అవసరమైన పీరియళ్ళ సంఖ్య : 12

III. పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు :

## అ) అవగాహన - ప్రతిస్పందన:

1. వినడం - ఆలోచించి మాట్లాడడం:
   - రామాయణము ప్రధాన ఘట్టాలలో హనుమంతుని సంకల్పబలం విశేషమైంది. దీనిలో భాగంగా సీతాన్వేషణలో హనుమంతుని పాత్రను గురించి వివరించి చెప్పగలుగుతారు.

2. చదవడం - అవగాహన చేసుకోవడం:
   - అయ్యలరాజు రామభద్రుడి ప్రబంధ పద్యాలను అవగాహన చేసుకోవడంతో పాటు ఇతర ప్రబంధ పద్యాలతో పోల్చగల్గుతారు.
   - చుక్కి సర్యన్న పద్యాలను ధారాళంగా చదివి ప్రతిపదార్థం రాయగల్గుతారు.

## ఆ) వ్యక్తీకరణ - సృజనాత్మకత:

అ) స్వీయ రచన:
- ఇచ్చిన వాక్యాన్ని కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించగల్గుతారు.
- పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగల్గుతారు.

ఆ) సృజనాత్మక వ్యక్తీకరణ:
- ఏక సన్నివేశాన్ని గాని, ప్రకృతి దృశ్యాన్ని గాని వర్ణిస్తూ రాయగల్గుతారు.

ఇ) ప్రశంస: అయ్యలరాజు రామభద్రుని రచనాశైలిని ప్రశంసిస్తూ రాయగల్గుతారు.

### ఇ) భాషాంశాలు:

అ) పదజాలం:

- పర్యాయ పదాలు, నానార్థాలు, ప్రకృతి వికృతి పదాలను గ్రహించి వినియోగిస్తారు.
- వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలను గ్రహిం-చి సొంత వాక్యాలలో ఉపయోగించగల్గుతారు.
- వ్యుత్పత్త్యర్థాలను గుర్తించగలరు.

ఆ) వ్యాకరణాంశాలు:

- సవర్ణదీర్ఘ సంధి, యడాగమం, సరళాదేశ సంధుల-ను గుర్తించడంతో పాటు ముఖ్యంగా "సుగాగమ సంధిని" గురించి తెలుసుకొని పాఠంలోని సంధి పదాలను గుర్తించగలరు.
- షష్ఠీ తత్పురుష సమాసానికి ఉదాహరణలు రాయగలరు.
- ముక్తపద గ్రస్తం, యమకం, లాటానుప్రాస అలం-కారాలను గుర్తించగల్గుతారు.
- పద్యపాదాలకు గణవిభజన చేయగల్గుతారు.

## IV. పీరియడ్ వారీగా విభజన - ప్రణాళిక:

ఇ) భాషాంశాలు:


అ) పదజాలం:

- పర్యాయ పదాలు, నానార్థాలు, ప్రకృతి వికృతి పదాలను గ్రహించి వినియోగిస్తారు.
- వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలను గ్రహించి సొంత వాక్యాలలో ఉపయోగించగల్గుతారు.
- వ్యుత్పత్త్యర్థాలను గుర్తించగలరు.

ఆ) వ్యాకరణాంశాలు:

- సవర్ణదీర్ఘ సంధి, యడాగమ, సరళాదేశ సంధులను గుర్తించడంతో పాటు ముఖ్యంగా "సుగాగమ సంధిని" గురించి తెలుసుకొని పాఠంలోని సంధి పదాలను గుర్తించగలరు.
- షష్ఠీ తత్పురుష సమాసానికి ఉదాహరణలు రాయగలరు.
- ముక్తపద గ్రస్తం, యమకం, లాటానుప్రాస అలంకారాలను గుర్తించగల్గుతారు.
- పద్యపాదాలకు గణవిభజన చేయగల్గుతారు.

## IV. పీరియడ్ వారీగా విభజన - ప్రణాళిక:

| పీరియడ్ సంఖ్య | బోధనాంశము | బోధనా వ్యూహాలు / అభ్యసన అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనము |
| --- | --- | --- | --- | --- |
| 1వ పీరియడ్ | 79వ పేజీ.<br>· చదవండి - ఊహించి చెప్పండి.<br>· పాఠ్యాంశ నేపథ్యం/ 82 పేజీలోని ప్రక్రియ | I. ఉపోద్ఘాతం:<br>· పలకరింపు<br>· 79వ పేజీలోని చదవండి - ఊహించి చెప్పండి గురించి పూర్తి తరగతిలో మాట్లాడించడం.<br>· శీర్షిక ప్రకటన.<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన:<br>· ఉద్దేశం / నేపథ్యం పిల్లలచే చదివించడం, చర్చ.<br>· పాత్రభాగ వివరాలు పిల్లలచే చదివించడం, చర్చ. | కిష్కింధలో శ్రీరామ, సుగ్రీవుల మైత్రి చిత్రపటం.<br> | · సముద్రలంఘనం పాఠం యొక్క నేపథ్యం ఏమిటి? |
| 2వ పీరియడ్ | 82వ పేజీలోని<br>· కవి పరిచయం.<br>79వ పేజీలో విద్యార్థులకు సూచన<br>· ప్రశ్నిక. | I. ఉపోద్ఘాతం:<br>· పలకరింపు<br>· పునశ్చరణ - ముందు రోజు మూల్యాంకనం ఉన్నాయి. | అయోధ్యలో రాజు రామభద్రుడి చిత్రపటం. | చదవడం - అవగాహన చేసుకోవడం:<br>అయోధ్యలో రాజు రామభద్రుడి |

| | | | | |
|---|---|---|---|---|
| | | II. పాఠ్యాంశ బోధన - చర్చ - అవగాహన:<br>• కవి పరిచయం: 82వ పేజీలోని కవి పరిచయాన్ని పిల్లలు చదవడం. చర్చ.<br>• అర్థ సంగ్రహణ కృత్యాలు.<br>• పేజీ 79లో ఉన్న విద్యార్థులకు సూచనలు పిల్లలచే చదివించాలి. అర్థాలు గ్రహించాలి.<br>• ప్రవేశిక తేదు. ఉంటే మాత్రం ప్రవేశిక చదవడం - చర్చ - విషయాన్ని ఊహించి చెప్పమనడం. | | సరంచు సొంత మాటల్లో రాయండి. |
| 3వ పీరియడ్ | 80వ పేజీలోని 1, 2, 3, 4 పద్యాలు | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు<br>• ప్రస్తుతకరణ: ముందు రోజు మూల్యాంకనం.<br>- సం ఉన్నాయి.<br>(సీతాన్వేషణ కోసం ప్రయత్నాలు, హనుమంతుడి సాహసం) | సముద్ర లంఘనానికి సిద్ధమైన ఆంజనేయుని చిత్రపటం. | పదజాలం: పాఠం ద్వారా మీరు తెలుసుకున్న సొంత పదాలతో సొంత వాక్యాలు రాయండి.<br>1. కరి<br>2. కేసరం |

## II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన:

- పిల్లల బొమ్మ పఠనం
- ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం.

(అడుగులొత్తిన పట్టు / బిడుగు మొత్తిన యట్లు ... / దవాగ్నుల / జల్లజేయ.)


- పిల్లలచే మౌన పఠనం చేయించడం
- అర్థసంగ్రహణం (కఠిన పదాలను అడుగుతూ పాఠాన్ని వివరించడం)

ఉదా:
/ బిడుగు మొత్తిన యట్లు, దవాగ్నుల, కార్యదాహ మొదలగు పదాలపై చర్చ.

- ఆలోచింపజేసే ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యం, చర్చ.

### ప్రశ్నలు:

1. హనుమంతుడు సముద్రలంఘనానికి ఎందుకు సిద్ధమైనాడు?



3. ధరణి
4. దవాగ్నులు

### చదవడం - అవగాహన:

రెండవ పద్యాన్ని కంఠస్థం చేయండి తప్పులు లేకుండా రాయండి.

### స్వీయరచన:

"భావి సేతు పెచ్చు వడు లంక కడకును పాత్ర పట్టు మాడ్కి జాడి ... వెలగ" కవి ఈ మాటలు ఏ సందర్భంలో అన్నా-డో వివరించండి.

| | | | | |
|---|---|---|---|---|
| | | 2. పవన సుతుడు ఎవరు?<br>3. సముద్ర లంఘనానికి సిద్ధమైన వాయుపుత్రుడి విరాట్రూపం ఎలా ఉంది? | | |
| 4వ పీరియడ్ | 80, 81వ పేజీలలోని పాఠంలోని 5, 6, 7, 8 పద్యాలు | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, పునశ్చరణ.<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన.<br>• పిల్లల బాహ్య పఠనం.<br>• ఉపాధ్యాయుడి ఆదర్శపఠనం<br>(పిల్లలు చదివిన పద్యాలను ఉపాధ్యాయుడు చదవడం)<br>• పిల్లల మౌన పఠనం<br>• పాఠ్యాంశంపై చర్చ<br>(ఆలోచింపజేసే ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యం) | సముద్ర లంఘనం చేస్తున్న పవన సుతుడు. | స్వీయ రచన<br>• హనుమంతుడి సముద్ర లంఘన విధానాన్ని తెలప-డి.<br>" తన చూపం బుద్ధి మీద, బూ |

| | | | | |
|---|---|---|---|---|
| | | ప్రశ్నలు:<br>1. హనుమంతుడు ఎగిరినప్పుడు ఒక పర్వతం ఎగిరిందా అని ఎందుకు అనిపించింది?<br>2. హనుమంతుడు ఏ నగరం వైపు దూసుకుపోతున్నాడు? ఎందుకు?<br>3. లంకా నగరం వైపు దూసుకెళ్తున్న హనుమంతుని చూసి దేవతలు ఏమనుకున్నారు? | | బుద్ధి మద, జా-ని<br>ప్రవణ వ్యాఖ్యా<br>-ను .......<br>లంఘించు చాన్<br>పద్యం, ప్రతిపదా-<br>-ర్థం రాయండి. |
| 5వ పీరియడ్ | 81వ పేజీలోని పద్యాలు | I. ఉపోద్ఘాతం.<br>• పలకరింపు, పునశ్చరణ<br>(ముందు రోజు ఇచ్చిన ప్రశ్నల సంబంధ పునశ్చరణ)<br>II. పాఠ్యాంశ బోధన, చర్చ, అవగాహన:<br>• పిల్లల బాహ్య పఠనం | సముద్రం మధ్యలో త్రికూట పర్వతం మీద ఎగిన హనుమంతుని చిత్రం. | |

( సముద్ర లంఘనం పాఠం; పేజీ 81లోని
పాఠాన్ని పిల్లలచే చదివించాలి.

- ఉపాధ్యాయుడి ప్రదర్శన పఠనం.

( పిల్లలు చదివిన పద్యాలను ఉపాధ్యా-
-యుడు చదవడం.)

- పిల్లల మౌన పఠనం
- పాఠ్యాంశంపై చర్చ

( ఆలోచింపజేసే ప్రశ్నల ద్వారా
ప్రాప్తి ఆరగతి కృత్యం)

ప్రశ్నలు:

1. హనుమంతుని పక్కల నుండి
ఉద్భవించిన వాయువు విశిష్టతను కవి
ఎలా వర్ణించాడు?

2. సముద్రలంఘనం చేస్తున్న హనుమం-
-తుని ఆకృతులను కవి ఏ
విధంగా విశ్లేషించాడు?

స్వీయ రచన:

సముద్ర
లంఘన విధానాన్ని
సొంత మాటల్లో
వివరించండి.

| | | | | |
|---|---|---|---|---|
| 6వ పీరియడ్ | వినడం, మాట్లాడడం సంబంధ అభ్యాసం "ఇది చేయండి" లోని అవగాహన - ప్రతిస్పందనలోని 1, 2 ప్రశ్నలు. | I. ఉపోద్ఘాతం.<br>· పలకరింపు - పునస్మరణ (ముందు రోజు ప్రశ్నల సంబంధ పునస్మరణ).<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>· అవగాహన - ప్రతిస్పందనలోని కింది ప్రశ్నలను నల్లబల్లపై రాయడం.<br>· 'కటకట.... రా యశ దనగా' పద్య భావాన్ని సొంత మాటల్లో చెప్పండి.<br>· 'సముద్రలంఘనం' శీర్షిక సంబంధం దాని ఏ విధంగానో తెలపండి.<br>· పూర్తి తరగతిలో ఒక్కొక్కరితో మాట్లాడించడం, చర్చించడం.<br>· విద్యార్థులు చెప్పిన సమాధానాలు క్రోడీకరించడం.<br>· ప్రశంస అభ్యాసం సంబంధ సూచనలు ఇవ్వడం. | | ప్రశంస:<br>· అయ్యలరాజు రామభద్రుడి రచనాశైలిని ప్రశంసిస్తూ 10 వాక్యాలు రాయండి.<br>ఇంటి పని మూడు రోజుల్లో పూర్తి చేయాలి. |

| | | | | |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం సామర్థ్యం పెంచి అభ్యాసం.<br><br>అవగాహన -ప్రతిస్పందనలో భాగంగా 5వ పద్యం, ప్రతిపదార్థం. | I. ఉపోద్ఘాతం.<br>· పలకరింపు, పునస్మరణ<br>II: సామర్థ్యాల సాధన - అభ్యాసం.<br>· అయ్యలరాజు రామభద్రుడు రాసిన పద్యం నల్లబల్లపై రాసి చదివించడం, ప్రశ్నల ఆధారంగా చర్చ నిర్వహించడం.<br>· పోతన రాసిన పద్యం నల్లబల్లపై రాసి చదివించడం.<br>· ప్రశ్నల ద్వారా చర్చ నిర్వహణ.<br>· రెండు పద్యాలలో పోలికలు గుర్తింపచేయడం.<br>· 1, 4, 5 పద్యాలను భావంతో చదవమంది. పిల్లల భావాన్ని వినడం, పిల్లల ప్రకాశ వదనం. | | ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం.<br><br>పాఠంలోని 5వ పద్యం చూడకుండా తప్పులు లేకుండా రాయండి.<br>ప్రతిపదార్థం, భావాలతో సహా. |
| 8వ పీరియడ్ | వ్యక్తీకరణ - సృజనాత్మకత. | I. ఉపోద్ఘాతం:<br>· పలకరింపు, పునస్మరణ | | స్వీయరచన: |

స్వీయ రచన
సరిచేసి అభ్యాసం.

II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:

- స్వీయ రచనలోని పద్య పాదాలు స్మరించి, అవి ఏ సందర్భమునకు చెందినవో వివరించండి.

ఉదా:

1. ప్రవాహ తరంగాలు ఆకాశానికె -గిశాయి.
2. బలిచక్రవర్తి ఇంట వాకిలా అన్నట్లున్నది. మొ॥వి

ఏ పద్య పాదమో, ఏ సందర్భమో తెలపాలి.

- పూర్తి తరగతిలో ఒక్కొక్కటి ప్రశ్నపై చర్చింప చేయడం. (ఒక్కొక్కరు ఒక్కొక వాక్యం చెప్పాలి.)
- పిల్లలు చెప్పిన వాటిని క్రోడీకరణ చేయడం.

. …నికి లంక
ఎలా కనిపి…
-ది?

- హనుమంతుడు ఆకాశంలోకి ఎగిరినప్పుడు సమీపంలోని వా… -రికి ఏమనిపిం -చింది?
- ఒక చోట నిలబడి దక్షి… వైపు చూశాడు… ఏ సందర్భమో తెలపండి.

| | | | | |
|---|---|---|---|---|
| 9వ పీరియడ్ | వ్యక్తీకరణ - సృజనాత్మకత<br><br>సృజనాత్మకత సంబంధి అభ్యాసం | • వ్యక్తిగతంగా జవాబులు రాయించడం. తేదా జట్లలో జవాబులు రాయించడం.<br>• రాసిన జవాబులు సరిదిద్దడం.<br><br>I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, ప్రస్తావన<br>(హనుమంతుని బలం సంబంధి మాట్లాడించడం)<br><br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>• సృజనాత్మకత అభ్యాసంలోని ప్రశ్నలు నల్లబల్లపై రాయడం.<br>• ఉదా: హనుమంతుడు సముద్రాన్ని లంఘించడానికి సిద్ధమై అడుగులు వేసినప్పుడు పెద్ద పెద్ద కొండలు బద్దలై, చెట్లు పెకలింపబడి, ఏను-గులు, సింహాలు పరుగులు పెట్టాయి. కొండ గుహలు ప్రతిధ్వనించాయి. దీని బట్టి హనుమంతుని బలం ఎంత-టిదో ఊహించి రాయండి. | హనుమంతుని విరాట్ రూపాన్ని, పరాక్రమాన్ని తెలిపే చిత్రపటాలు, హనుమాన్ చాలీసాకు సంబంధించిన చిత్రాలు. | సృజనాత్మకత<br>రామకథలో హనుమంతుని పాత్రను రాయండి.<br>ఉదా:<br>సీతాదేవి అన్వేషణ ఘట్టం |

[illegible]

- పూర్తి తరగతిలో ఒక్కొక్క ప్రశ్నపై చర్చింప జేయడం. (ఒక్కొక్కరు ఒక్కొక్క వాక్యం చెప్పాలి.)
- పిల్లలు చెప్పిన వాటిని క్రోడీకరణ చేయడం.
- సూచనలు ఇవ్వడం.
- జట్లలో రాయించడం.
- ప్రదర్శన – చర్చ.
- సరిదిద్దడం.

| | | |
|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ సృజనాత్మకత ప్రశంస గురించి అభ్యాసం. | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, పునశ్చరణ (హనుమంతుని బలం గురించి మాట్లాడించడం) |

| | | | | |
|---|---|---|---|---|
| వ<br>రియడ్ | ప్రాజెక్టు పని, ప్రశంస ఉంటాయి ప్రదర్శన, పదజాలం. | II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>• 'సృజనాత్మకత' అభ్యాసంలోని ప్రశ్నలు నల్లబల్లపై రాయటం.<br>• సూచనలు ఇవ్వడం.<br>• జట్లలో రాయించడం<br>• ప్రదర్శన - చర్చ.<br>• సరిదిద్దడం.<br><br>I. ఉపోద్ఘాతం<br>• పలకరింపు, పునస్మరణ<br>• ప్రాజెక్టు పని, ప్రశంస విశేషాలను చదివించడం, సరిదిద్దడం. | హనుమంతునికి సంబంధించిన చిత్రాలు:<br>సంజీవని పర్వతాన్ని తీసుకొస్తున్న ఘట్టం.<br>రామలక్ష్మణులని భుజంపై మోసుకొని వెళ్ళే చిత్రాలు.<br><br>నిఘంటువు | ప్రశంస<br>1. హనుమంతు... సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు...<br>2. మీ పాఠంలో హనుమంతుని శక్తియుక్తులను వర్ణించిన కవిని ప్రశంసిస్తూ అతని రచనలను చదవమని సలహా ఇస్తూ మిత్రునికి లేఖ రాయండి...<br><br>పదజాలం:<br>1. కొండ కొమ్ము...<br>2. నభము నకు పర్యాయ పదాలను రాయుము.<br>1. సముద్రం... |

| | | | | |
|---|---|---|---|---|
| | | II. సామర్థ్యాల సాధన - అభ్యాసం.<br>• పదజాల కృత్యాలను చదివించడం, అర్థం చేయించడం.<br>• సొంత వాక్య ప్రయోగం చేయించడం, వ్యక్తిగతంగా రాయించడం.<br>• నానార్థాలను, పర్యాయపదాలను రాయించడం, సరిదిద్దడం. | నిఘంటువు | 1. సముద్రం<br>2. ప్రశాంతం<br>3. అగ్ని<br>పదాలకు ప్రకృతి, వికృతి పదాలను రాయుమ<br>• ప్రశ్నకు పద నివేదిక రాయం<br><br>వ్యాకరణాంశాలు<br>• సరాగము సంధికి సంబంధిం-చిన పదాలను రాయండి.<br>• ముక్తపదగ్రస్తం, యమకము, లాటా-ను ప్రాస అలం-కారాలకు ఉదాహ-రణాలు రాయుమ |
| 12వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | I. ఉపోద్ఘాతం:<br>• పలకరింపు, పునస్మరణ<br>(వికృతి పదాలకు ప్రకృతి పదాలను చెప్పించుట).<br>II. సామర్థ్యాల సాధన - అభ్యాసం:<br>• పాఠంలోని ఒక పేరా రాయాలి. చదవాలి.<br>• స్ఫూర్తి తరగతి కృత్యం.<br>• చర్చ - అవగాహన - సరిదిద్దడం<br>• 86, 87 పేజీలలో అలంకారాలను నల్లబల్లపై రాయుట.<br>• ఉదాహరణల ద్వారా, చర్చ ద్వారా వాక్యాలను గుర్తింపు చేయుట.<br>• అభ్యాసం వ్యక్తిగతంగా రాయించుటం. | | |

## V. ఉపాధ్యాయుల తయారీ, అదనపు సమాచార సేకరణ:

హనుమంతుని ప్రతాపాన్ని, సంకల్ప బలాన్ని తెలిపే జనపదముల కథల సేకరణ.

## VI. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:

హనుమంతుడు సీతాన్వేషణలో చూపిన సంకల్ప బలాన్ని విద్యార్థులకు తెలపడం ద్వారా విద్యార్థులలో సంకల్ప బల ప్రశస్త్యకతను పెంపొందించే అవకాశం ఉంది.

M. 13/10/16

2017 - 2018:

సీతాన్వేషణలో వానరులంతా వెనుకంజ వేసినా, సంకల్పబలంతో ముందుకు వచ్చిన పవనసుతుడు సముద్రలంఘనానికి సంసిద్ధమైన తీరును విద్యార్థులకు తెలియజేయడం వలన విద్యార్థులు కూడా తమ కార్యసాధనలో హనుమంతుడిని ఆదర్శంగా తీసుకోవడానికి ఈ పాఠం ఎంతగానో దోహదం చేస్తుంది.

- వి. జానకి.

Seen

# జై చిరంజీవా...

దైవమ్

**హనుమంతుడు - బలవంతుడు, గుణవంతుడు, వినయవంతుడు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక కూడా. ఆ సుగుణాల్ని వాల్మీకి మహర్షి రామాయణ మహాకావ్యంలో వేనోళ్ల కొనియాడాడు. చైత్రశుద్ధ పౌర్ణమి నాడు (ఏప్రిల్ 11) 'హనుమజ్జయంతి'.**

అంజన, కేసరి... హనుమంతుడి తల్లిదండ్రులు. అంజన వానరకాంతగా జన్మించిన అప్సరస. కేసరి మహాశక్తిమంతుడు. మాల్యవంత పర్వతం మీద కాపురం ఉండేవారా దంపతులు. ఆ సమయంలో శంభసాధనుడనే రాక్షసుడు మహర్షుల యజ్ఞయాగాలకు భంగం కలిగించేవాడు. ఆశ్రమవాసుల్ని అష్టకష్టాలకు గురిచేసేవాడు. దీంతో రుషులంతా వెళ్లి కేసరిని కలిశారు. రాక్షసపీడ విరగడ చేయమని వేడుకున్నారు. కేసరి ధాటికి శంభసాధనుడు నేలకూలాడు. కొంతకాలానికి కేసరి తనకో పుత్రుడిని ప్రసాదించమంటూ తపస్సు చేశాడు. ఆ భక్తికి మురిసిపోయిన వాయుదేవుడు పరమశివుడి తేజస్సును పండుగా ఇచ్చాడు. ఆ ప్రభావంతో అంజన కడుపు పండింది. ఆ బిడ్డే...అంజనీసుతుడు, వాయునందనుడు, కేసరీపుత్రుడు! బాల్యంలో కమ్మని పండేమో అనుకుని మండుతున్న సూర్యగోళాన్ని మింగబోయి, భానుడి చేతిలో చెంపదెబ్బ తిన్నాడా బాలుడు. దీంతో దవడ (హనుమ) ఉబ్బిపోయింది. అలా హనుమంతుడనీ అనిపించుకున్నాడు. హనుమంతుడు సాక్షాత్తు సూర్యభగవానుడి దగ్గరే విద్యాభ్యాసం చేశాడు. కాలచక్రంతో పాటు పరుగులు పెడుతూ సహస్రకిరణుడి దగ్గర సహస్రాధిక విద్యలు నేర్చుకున్నాడు. కిష్కింధ యువరాజులైన వాలి, సుగ్రీవులలో.... సహృదయుడైన సుగ్రీవుడికి అండగా నిలిచాడు హనుమంతుడు. ఆ సమయంలోనే శ్రీరామ పరిచయ భాగ్యం కలిగింది. సీతాన్వేషణకు ఆనతి లభించింది. అక్కడి నుంచి శ్రీరామపట్టాభిషేకం దాకా ... ప్రభువు వెనుక నీడలా నడిచాడు.

**కుడిభుజం....**

రామరావణ యుద్ధంలో హనుమంతుడిదే కీలకపాత్ర. త్రిశిరుడూ, ధూమ్రాక్షుడూ, నికుంభుడూ, అకంపనుడూ... ఇలా మహామహా రాక్షసుల్ని మట్టికరిపించాడు.

మహాభారతంలోనూ హనుమంతుడి ప్రస్తావన ఉంది. ద్రౌపది కోసం సౌగంధికా పుష్పాలు సేకరించడానికి వెళ్తున భీముడికి ముసలికోతిలా కనిపించి... వృకోదరుడిలో ఏమూలనో ఉన్న కాస్త అహాన్ని కూడా కరిగించాడు. కురుక్షేత్ర సంగ్రామంలో జెండాపై నిలిచిన కపిరాజు, పాండవ మధ్యముడిని కంటికి రెప్పలా కాపాడాడు. అలా, తాను ధర్మపక్షపాతినని నిరూపించుకున్నాడు హనుమ. ఓ దశలో శనీశ్వరుడంతటివాడినే ముప్పుతిప్పలు పెట్టి... ఆత్మవిశ్వాసంతో ప్రతికూల పరిస్థితుల్ని కూడా అధిగమించవచ్చని చాటి చెప్పాడు. సీతమ్మవారి జాడ కనిపెట్టలేకపోయాననీ, రాముడికిచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయాననీ ఓ దశలో ఆత్మత్యాగానికి సిద్ధపడ్డాడు. అంతలోనే గుండెబలాన్ని పోగుచేసుకుని లక్ష్య సాధనకు ఉపక్రమించాడు. అతడిది మనో వేగం. 'మనోజవం మారుతతుల్యవేగం...' అని వర్ణిస్తారు రుషులు.

'మహీధరః మహాతేజః' ... అంటుంది రామాయణం. అంటే, హనుమంతుడు కొండలాంటివాడు, తేజో సంపన్నుడు. అదే సమయంలో... వినీతః చాలా అణకువగా ఉండేవాడు! అంతేనా, సంస్కార సంపన్నః గొప్ప సంస్కారం కలిగినవాడు కూడా. ప్రతిసూర్య ఇవోదితః - అంటూ ఉదయిస్తున్న సూర్యుడితో పోల్చింది రామాయణం. ఆ నమ్రత ఏపాటిదంటే.... తనకు సముద్రాలు ఓ లెక్క కాదని తెలిసినా...లంఘించే ముందు, వానర శ్రేష్ఠుల ఆశీర్వాదం తీసుకున్నాడు.


**మాటకారి మారుతి...**

హనుమంతుడి మాట మహా పొందికగా ఉంటుంది. వాల్మీకి మహర్షి 'వాక్య కోవిదః' అని కొనియాడాడు. 'వదతాం వర' ... వక్తల్లో శ్రేష్ఠుడని మెచ్చుకున్నాడు. ఆ మాటతీరు కారణంగానే తొలిపరిచయంలోనే రాముడి మనసు గెలుచుకున్నాడు. 'అర్థం మీద శ్రద్ధ ఉంచి రుగ్వేదాన్ని అధ్యయనం చేయనివాడికీ, యజుర్వేదాన్ని కంఠస్థం చేయనివాడికీ సామవేద జ్ఞానం లేనివాడికీ ఇలా మాట్లాడటం సాధ్యం కాదు. శత్రువు మనసునూ మార్చగలదా సంభాషణా చాతుర్యం' అని లక్ష్మణుడితో అంటాడు. మారుతి సచివోత్తముడు, చక్కని సలహాదారు. విభీషణుడు ఆశ్రయం కోరి వచ్చినప్పుడు, వానరముఖ్యులంతా ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. ఒక్క హనుమ తప్ప! 'అతని మొహం నిర్మలంగా ఉంది. మాటల్లో దోషం లేదు. ముఖకవళికలతో మనసులోని భావాల్ని తెలుసుకోవడం సాధ్యమే. మన వర్గంలో చేర్చుకోదగినవాడు' అంటూ తూకమేసినట్టు సలహా ఇచ్చాడు.

రామాయణంలో హనుమంతుడి ప్రాధాన్యాన్ని వివరించే సంఘటన ఒకటుంది. శ్రీరామపట్టాభిషేక సమయంలో.... దేవేంద్రుడు వాయుదేవుడి ద్వారా రాముడికి ఓ ముత్యాలహారాన్ని కానుకగా పంపాడు. రాముడు దాన్ని సీతమ్మవారికి ఇచ్చారు. సీతమ్మ మారుతికి బహుమతిగా ఇవ్వాలనుకుంది. అనుమతి కోసం పెనిమిటివైపు చూసింది. రామచంద్రుడు కాదంటాడా! ఆ దండలో రామాంజనేయుడు వెండికొండలా వెలిగిపోయాడు.

'దేహబుద్ధ్యా దాసోస్మి
జీవబుద్ధ్యా త్వదంశకః
ఆత్మబుద్ధ్యా త్వమేవాహం' ...

హనుమంతుడు - శరీర స్థాయిలో రాముడికి దాసుడు. ప్రాణస్థాయిలో రాముడిలో ఓ భాగం. ఆత్మస్థాయిలో తనే రాముడూ, రాముడే తను!



2018 - 2019 :

సంకల్పబలానికి చక్కని నిదర్శనం హనుమంతుడు. సీతాన్వేషణలో ఎందరో వీరులు, ధీరులు ఉన్నప్పటికినీ, పవనసుతుడే కార్యదక్షత, సంకల్పబలం వలనే కార్యసాధకుడు అయ్యాడు. ఈ కార్యాన్ని విజయవంతం చేయడంలో హనుమంతుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుంటారు. సంకల్పబలానికి గొప్ప నిదర్శనం ఈ పాఠం.

Seen

24/10/18.

2019 - 20 :

శ్రీరాముడి సీతాన్వేషణలో ప్రధానంగా సహకరించిన, సంకల్పబలానికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. సుగ్రీవుడు వానరసైన్యంలో ప్రతిభావంతుడు అయిన వాయుపుత్రుడిని ఎన్నుకోవడం, దానికి తగినట్లుగా ఆంజనేయుడు ప్రయత్నం చేసి, సముద్రాన్ని లంఘించి, అందరి ప్రశంసలను పొందడం తెలుసుకున్న విద్యార్థులు నిత్యజీవితంలో కూడా హనుమంతుడిలా ఏదైనా కార్యాన్ని చేపడితే విజయవంతం చేయాలనే స్ఫూర్తిని పొందుతారు ఈ పాఠం ద్వారా.

Seen

16/10

16/10/19

2020 - 2021 విద్యా సంవత్సరం :

సంకల్పబలానికి నిలువెత్తు నిదర్శనం హనుమంతుడు. వానరసైన్యంలో ఎంతోమంది వీరులున్నప్పటికి [illegible] సీతాన్వేషణకు [illegible] హనుమంతుడి గురించి ఈ పాఠం ద్వారా విద్యార్థులు తెలుసుకొని, వారి లక్ష్యసాధనకు మార్గాన్ని సుగమం చేసుకోవడానికి ఈ పాఠం తోడ్పడుతుంది.

వి. జానకి